ల్యాండ్ పూలింగ్ అంటే నన్ను కట్టేయండి



దామెర : ప్రచారంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు : నీరుకుళ్లలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న చల్లా జ్యోతి

- బీఆర్ఎస్ పరకాల అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- రైతుల భూములకు నాది భరోసా
- ఓటు వేసి గెలిపించాలని వేడుకోలు

గీసుకొండ : ల్యాండ్ పూలింగ్ అంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని, అదే జరిగితే తనను గ్రామాల్లో కట్టేయండని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రైతుల భూములకు తనది భరోసా అంటూ ఆయన హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని బొడ్డుచింతలపల్లి, వంచనగిరి, శాయంపేట హవేలిలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో కష్టాలు, నష్టాలు ఓర్చిన ప్రజలకు వారికి ఓటు వేస్తే మళ్లీ అదే పరిస్థితి వస్తుందన్నారు. తాను ఇప్పటికే నియోజవర్గాన్ని సీఎం కేసీఆర్ దీవెనలతో ఎంతో అభివృద్ధి చేశానని, మరో మారు గెలిపిస్తే యువతకు టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పరకాల నియోజవర్గానికి తాను ప్రాతినిధ్యం వహించానని, తనకు వ్యతిరేకంగా పోటీ చేసిన వారెవరైనా ఆ తర్వాత నియోజకవర్గంలో కనిపించకుండా పరారయ్యారన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డికి ఇక్కడ ఏ ఊరు ఎక్కడుందో తెలియదని, రేవూరి నీ ఊరేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి నీరు లేక, విద్యుత్ అందక రైతులు రోడ్ల పైకి వచ్చేవారని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క రోజైనా రైతులు విద్యుత్ లేక సాగునీరు కోసం రోడ్లు ఎక్కడం చూశామా అని ప్రశ్నించారు. జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, బొడ్డుచింతలపల్లి సర్పంచ్ కేదాసి అనిల్, వంచనగిరి సొసైటీ చైర్మన్ కొల్లూరి రవీందర్, నాయకులు బొమ్మగాని శ్రీను, పోగుల యుగేందర్, కొల్పుల కట్టయ్య, కొండ వెంకన్న, ముంత రాజయ్య, ఎంపీటీసీ కాగిత భిక్షపతి, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, అజార్, గోలి రాజయ్య, కొమ్ముల కిషోర్, పిట్టల రాజు, రడం భరత్, సిరిసె శ్రీకాంత్, ప్రమోద్, వీరాటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గొర్రెకుంట, శాయంపేట గ్రామాలకు చెందిన పలువురు యూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు చల్లా ధర్మారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్‌లో చేరారు.

దామెర: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి సమస్యలను పరిష్కరించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. ప్రజల కోరిక మేరకు దామెరను నూతన మండలంగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. మండలంలోని ఊరుగొండ, దామెర గ్రామాల్లో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడారు. దామెరను మండల కేంద్రంగా ఏర్పాటు చేసి నూతన తహసీల్దార్ కార్యాలయం నిర్మించుకోవడంతో పాటు ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించడంతో పాటు రైతుబంధు, రైతుబీమా అందించి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి త్వరలో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్య తీసుకుంటున్నట్లు చెప్పారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 3,000 నగదు అందిస్తామని, రూ. 400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దని కోరారు. తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కల్పనకృష్ణమూర్తి, రైతు బంధు కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ, మండల అధ్యక్షుడు రాము, పీఏసీఎస్ చైర్మన్ రాజు, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, గ్రామ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, రాజు, ప్రధాన కార్యదర్శులు సతీష్, ప్రసాద్, నాయకులు శంకర్, వీరారెడ్డి, మల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు. అంతకుముందు మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో చల్లా ధర్మారెడ్డికి స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ల మధ్య కోలాట నృత్యాలతో ప్రచారం హోరెత్తింది.

కాంగ్రెస్, బీజేపీని నమ్మి మోసపోవద్దు

ఆత్మకూరు : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. మండలంలోని నీరుకుళ్లలో మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అందించనున్న సంక్షేమ పథకాలు, హామీలను వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల సమయంలోనే గ్రామాల్లో కనిపిస్తారని, కానీ ధర్మారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉండే ప్రజా మనిషి అని అన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వారి మాటలను కొట్టిపడేయాలని కోరారు. సర్పంచ్ బలరాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గీసుకొండ: బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న చల్లా

మైనార్టీలకు అండగా బీఆర్ఎస్

పరకాల : రాష్ట్రంలోని మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ అన్నారు. నిస్వార్థంగా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిరంతరం శ్రమించారని, మరోసారి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పరకాల పట్టణంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి భోలా వ్యక్తి చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వస్తేనే తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావడంతో పాటు సమస్యలు కూడా పరిష్కారం అవుతాయన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించినట్లే పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం చల్లా ఆలోచన చేస్తుంటాడని అన్నారు. ధర్మారెడ్డి గెలుపు కోసం మైనార్టీలు అండగా నిలవాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం చరిత్రలో ఏనాడు లేని విధంగా 206 మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. స్కాలర్ షిప్ పథకం కింద ఒక్కో మైనార్టీ విద్యార్థికి రూ.20లక్షలు సాయం అందజేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్, మైనార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసిన ఘనత కేసీఆర్‌దే

- హుజూరాబాద్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్/వీణవంక: అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే చల్లూర్ గ్రామాన్ని మండలంగా చేస్తానని, దివంగత, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. వీణవంక మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కౌశిక్‌రెడ్డి సతీమణి కొంగుపట్టి కోరారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, ఎంపీపీ రేణుకతిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, సాదవరెడ్డి, మధుకర్‌రెడ్డి, శ్రీనివాస్, కాంతరెడ్డి, రవీందర్‌రావు, సార య్య, శ్రీనివాస్‌రావు, రాజేశ్వర్‌రావు, సతీశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

హుజూరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వార్డు అధ్యక్షుడు సంజీవ్, మైనార్టీ విభాగం ఇమ్రాన్, సీనియర్ నాయకులు సంపత్, రవి, రాజయ్య, సజ్జు, తిరుపతి, ప్రకాశ్ పాల్గొన్నారు.



రామక్రిష్ణాపూర్‌లో ప్రచారం చేస్తున్న కౌశిక్‌రెడ్డి

బీజేపీ ఎస్సీవర్గీకరణతో మభ్యపెడుతోంది

ఎస్సీల ఓటు బ్యాంక్ కోసం బీజేపీ ఎస్సీ వర్గీకరణ తెరపైకి తీసుకొచ్చిందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సిటీ సెంటర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ఎందుకు పాస్ చేయలేదో ముందుగా ఎస్సీలకు తెలపాలన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో 120 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటం, సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరు పెట్టి దళితుల ఆత్మగౌరవం పెంచారన్నారు. విలేకరుల సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి, రాష్ట్ర నాయకులు వర్ధినేని రవీందర్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మొలుగూరి ప్రభాకర్, సమ్మయ్య, శ్రీధర్ గౌడ్, సదానందం గౌడ్, సారయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లింగం రాజు పాల్గొన్నారు.



కాట్రపల్లిలో నాయకుల ప్రచారం

కాట్రపల్లిలో...

హుజూరాబాద్‌రూరల్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు తొగరు బిక్షపతి, కాసగొని కిరణ్, రావుల వెంకట్, నియోజకవర్గ యూత్ ఇంచార్జీ తొగరు శివకృష్ణ, మైస సుధాకర్ ఉన్నారు.

గౌడలకు న్యాయం చేయని పొన్నం



మాట్లాడుతున్న రవీందర్

ఎల్కతుర్తి: గౌడ కులస్తులకు పొన్నం ప్రభాకర్ ఏం న్యాయం చేశారో చెప్పాలని సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంతో పాటు భీమదేవరపల్లి మండలాల గౌడ కుల నాయకులతో కలిసి మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు కూడా పొన్నం గౌడలను పట్టించుకోలేదని ఆరోపించారు. గౌడ కులస్తులకు సీఎం కేసీఆర్ పెన్షన్ మంజూరు చేశారని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందని, పొన్నం ఎంపీగా ఉన్నప్పుడు సర్వాయి పాపన్నకు కనీసం దండ వేశారా అని ప్రశ్నించారు. కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. జెడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌లో 153 మంది

పరకాల: పట్టణంలో హోం ఓటింగ్‌ను పోలీస్ బందోబస్తు మధ్య మంగళవారం ప్రశాంతంగా నిర్వహించారు. నియోజకవర్గంలో 302 మంది హోం ఓటర్లు ఉండగా, 153 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పరకాల నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు. మిగతా వారి కోసం బుధ, గురు వారం కూడా హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పరకాల మండలంలోని నాగారం గ్రామంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి సమక్షంలో హోం ఓటింగ్ జరిగిందని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేయడంపై విచారణకు ఆదేశించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌తోనే దొరల పాలన అంతం



ముత్తారంలో కాంగ్రెస్ విజయభేరి ప్రచారంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్



ఎర్రబెల్లిలో డప్పు కొడుతున్న పొన్నం ప్రభాకర్

- కేసీఆర్ తిన్న ప్రజాసొమ్మును కక్కిస్తాం
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు
- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్

వేలేరు: కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే రాష్ట్రంలో కొనసాగుతున్న దొరల పాలన అంతమవుతుందని మాజీ ఎంపీ, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎంతమందికి డబుల్‌బెడ్రూం ఇళ్లు, దళితబంధు, నిరుద్యోగ భృతి, మూడెకరాల భూమి, రేషన్ కార్డులు, బీసీబంధు ఇచ్చారో చెప్పాలన్నారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే గ్రామాల రూపురేఖలు మారుస్తానని స్పష్టం చేశారు.

అసెంబ్లీకి పంపించండి

ఎల్కతుర్తి : తనకు ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. భీమదేవపల్లి మండలంలోని ఎర్రబెల్లి, ముత్తారం, కొత్తపల్లి, ముల్కనూర్, భీమదేవరపల్లి గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ విజయభేరి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి పెరిగిపోయిందని అన్నారు. వందల మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.

ఆరు గ్యారంటీల అమలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటక తరహాలో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కర్ణాటక యూత్ ఎంపవర్మెంట్, స్పోర్ట్స్ అండ్ ఎస్టీ వెల్ఫేర్ మంత్రి నరేంద్ర అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పొన్నం ప్రభాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడన్నారు. ఆయన వెంట ఏఐసీసీ సెక్రటరీ కిస్టోఫర్ తిలక్, అసెంబ్లీ ఇన్‌చార్జి గోపినాథ్ పళని అప్పన్, పీసీసీ మెంబర్ బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



రేగొండ: మట్లాడుతున్న వెంకటరమణారెడ్డి, పక్కన ఎమ్మెల్సీ సారయ్య

రేగొండ: సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కనిపర్తి, నాగుర్లపల్లి, రాయపల్లె, రేగొండ గ్రామాలలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ప్రజా ఆశీర్వాద యాత్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. భూపాలపల్లిలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయ, పీఏసీఎస్ చైర్మన్ విజన్‌రావు, మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ సర్పంచ్‌లు నారాయణ రెడ్డి, తిరుపతి, సుధాకర్ నాయకులు ఉమేష్ గౌడ్, కోలేపాక భిక్షపతి, అంజి తదితరులు పాల్గొన్నారు.

సాంబారి సాయికుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కొత్తపల్లిగోరి మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా రాష్ట్ర యువజన నాయకుడు సాంబారి సాయికుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ వెంకటరమణారెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. పల్లెలు, పట్టణాలను సమగ్రంగా అభివృద్ధి చేసిన పార్టీకి ప్రజలంతా అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మటిక సంతోష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల మహేందర్ సర్పంచ్‌లు పాతపల్లి సంతోష్, చందు, ఐలయ్య ఎంపీటీసీలు హమీద్, కుమార్, రమేష్ నాయకులు బండి కిరణ్, నీలాంబరం, సామ్రాట్, అమ్ముల రాజయ్య, కిరణ్, సుమన్, తిరుపతి, మోహన్‌రావు, శంకర్, రాజు, నవీన్, వెంకటేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం మండలంలోని ఉద్యమకారులంతా శక్తివంచన లేకుండా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని ములకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరవేసి భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురవేయడం కోసం బార్డర్‌లో సైనికునివలే పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతం కోసం పట్టుదలగా పనిచేసే గులాబీ క్యాడర్ నియోజకవర్గంలో ఉందని, బీఆర్ఎస్ క్యాడర్ గ్రూపులుగా విడిపోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ప్రతిపక్షాల డిపాజిట్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత వైఖరిని ఎండగట్టి, సబ్బండవర్గాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొదారి రమేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముల్కలపల్లి సర్పంచ్ చదువు అన్నారెడ్డి పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు



రేగొండ: బైక్ ర్యాలీలో గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు

నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టొద్దు



భూపాలపల్లి రూరల్: ఓటు అభ్యర్థిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి



చిట్యాల: ప్రచారం చేస్తున్న నాగపూరి రాజమౌళి

- ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: అవినీతి నాయకుల చేతిలో నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టవద్దని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్, శాంతినగర్ వార్డుల్లో బీజేపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. ఓటు శక్తితో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కమలం పువ్వుకు ఓటేసి గెలిపిస్తే భూపాలపల్లికి ఇంజనీరింగ్ కాలేజీతో పాటు, రైల్వే కనెక్టివిటీ తెప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే కీర్తిరెడ్డి గెలుపును కోరుతూ.. బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సుభాస్‌కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ అర్బన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు, మండల రఘునాథ్‌రెడ్డి, రామ్‌రెడ్డి, కొరె సుధాకర్, ఊరటి మునిందర్, కరివేద మనోహర్, భాస్కర్, లోకేష్, బోరం రాజయ్య, రాజ్ కుమార్, మహిళా జిల్లా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

రేగొండ: కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దమ్మన్నపేట, రూపిరెడ్డిపల్లి, చెన్నాపూర్, దామరంచపల్లి గ్రామాలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు, గాలీఫ్, రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

చిట్యాల: బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి మహిళ అభ్యర్థికి అవకాశం కల్పించి గెలిపించాలని అన్నారు. మాదిగల వర్గీకరణ కోసం ప్రధాని నరేంద్రమోదీ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు గొరిశెి కుమార్, మాచర్ల రఘు, శ్రీపెల్లి అనిల్, మైదం శ్రీకాంత్, పెరుమాండ్ల రాజు, సదానందం, జగదీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఓర్వలేక కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం

- కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్

హుజూరాబాద్/హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట/ఇల్లందకుంట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ సాధ్యమవుతుందని, ప్రజాదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ పట్టణం, వివిధ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని, పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రూ. 400 గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయింది, అధికారంలోకి రాగానే ఖాళీగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని వొడితెల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ 80 సీట్లు గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయని, ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి, వెంకన్న,పూదరి రేణుకశివకుమార్‌గౌడ్, సుంకరి రమేష్, ఎగ్గని శ్రీనివాస్, పుల్లూరి సదానందం, సారంగపాణి, పాపిరెడ్డి పాల్గొన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంతో పాటు వంతడుపుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కోడం రజిత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లను వివరిస్తూ వొడితెల ప్రణవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



ఓటు అభ్యర్థిస్తున్న ప్రణవ్

సంక్షిప్త సమాచారం

సిరికొండ హయాంలోనే అభివృద్ధి

శాయంపేట : మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి హయాంలోనే మండలంలోని అభివృద్ధి జరిగిందని సర్పంచ్ రవి అన్నారు. సోమవారం రాత్రి జరిగిన రోడ్‌షోలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. మధుసూదనాచారి స్పీకర్‌గా ఉన్నప్పుడు కోటి 80 లక్షల నిధులతో సీసీ రోడ్లు వేశారని గుర్తు చేశారు. ఓట్ల కోసం సిరికొండ మధుసూదనాచారిని విమర్శించొద్దని కోరారు.

తేనెటీగల పెంపకంపై అవగాహన

నడికూడ: గ్రామీణ అవగాహన పని అనుభవం కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు మండల కేంద్రంలో మంగళవారం తేనెటీగల పెంపకం, రైతులకు అదనపు ఆదాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మృదుల, నవ్య, ప్రణవి, శ్రీనిజ, సాహితి, దీప్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

పరకాల: ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరగనుండటంతో పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నియోజకవర్గ ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు ఎన్నికల పరిశీలకుడు డాక్టర్ గోపాల కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీఓ, ఏపీఓలు, మైక్రో అబ్జర్వర్‌ల విధులను గుర్తు చేస్తు ఈవీఎం పనితీరును వివరించారు. ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన క్షణాల్లో సమస్యను పరిష్కరించేలా పలు సూచనలు చేశారు.



శిక్షణ ఇస్తున్న గోపాలకృష్ణ